

'మల్లీ... మల్లీ... ఎంతసేపు పడుకుంటావు? బాగా పొద్దెక్కింది ఇక లే చాలు పనులున్నాయి.' తండ్రి మాటలతో అప్పుడే మెలుకువ వచ్చిన మల్లికి విసుకుతో పాటు కోపం కూడా వచ్చింది.

ఇంతా చేస్తే అయింది ... ఆరు!

'లేస్తున్నా.... లేస్తున్నా.... మళ్ళీ చెప్పద్దు... నాకు కోపం వస్తుంది... నాన్నా' గట్టిగా అరిచింది మల్లి.

మల్లి కంటున్న కలలన్నీ కరిగిపోయాయి.

రంగులు హరివిల్లు మధ్యకి విరిగిపోయింది.

సీతాకోక చిలుకలన్నీ రివ్వున ఎగిరి పోయాయి.

నాట్యం చేస్తున్న నెమళ్ళు... పాటలు పాడే కోయిళ్ళు....

పరుగులు పెడుతున్న లేళ్ళూ... ఫిడేళ్ళు వాయించే గోరి కంలు...

ధగధగ మెరిపే స్వర్ణ మందిరం... అందులో హంస తూలికా తల్పం...

అందమయిన రాజ కుమారుడు... పరుగెత్తుకొస్తున్నాడు...

తెల్లటి గుర్రం... అన్నీ మాయం... ఉష్‌కాకీ అయిపోయాయి.


రోజూ ఎందుకిట్లా అవుతుంది. ఒకే రకం జీవితం నిన్నంతే... ఇవ్వాళంతే... రేపంతే... రొటీన్... "పాడిందే పాటరా పాచిపళ్ళ దాసర" అన్నట్లుంటుంది తన జీవితం.

గబ గబ వంటింట్లోకి వెళ్ళి మొహం మీద చన్నీళ్ళు జల్లుకుంది. పళ్ళుతోముకోవాలి కాబట్టి తోము కుంది. అమ్మ చనిపోయినప్పటి నుంచి వంటిల్లు ఒక జైల్లా తయారయింది. "ఇక్కడున్న పని భారం వల్లే అమ్మ చనిపోయింది. ఇక్కడే వుంటే నా గతీ అంతే..." అనిపించింది మల్లికి

తెల్లవారు ఝామున అయిదు గంటలకి లేచి తండ్రికి ఉప్మా చేసి... టీ నీళ్ళు పెట్టి ఇవ్వటంతో

# శ్రుతి మించని యవ్వన వీణ

రాధా మనోహరన్



ప్రారంభమవుతుంది... పనులు జాబితా. మళ్ళీ రాత్రి పది గంటలకి గేటు తాళం వేసుకునే దాకా పరుగు!

పరుగూ!

పరుగూ!

ఎక్కడికీ... ... ...?

ఎక్కడికీ... ... ...?

ఎక్కడికీ... ... ...? అదే తెలీటం లేదు.

పైగా యింతోటి... కుక్కు జీవితానికి ఇంటరు చదువోకటి. అదీ ఆ డొక్కు బస్సులో పన్నెండు కిలోమీటర్ల దూరంలో వున్న పట్నం జూనియర్ కాలేజీలో. ఆ వెధవ చదువు కూడు పెడుతుందా? గుడ్డ పెడుతుందా? ఏదో ఆ పంతుళ్ళ జీతాల కోసం పెట్టిన జీ.ఎం.సీ. అంటే మల్లి పరిభాషలో "గవర్నమెంట్ మోసం కాలేజీ" అని అర్థం.

టవునెళ్ళే బస్ వచ్చే లోపల...

కళ్ళాపి జల్లాలి...

గుడ్లు ఏరాలి...

జీతగాళ్ళకి అన్నం పెట్టాలి...

వెన్న అడిగిన వాళ్ళకు వెన్న తూచి యివ్వాలి...

పాలవాళ్లకి పాలు యివ్వాలి...

గడ్డిబండి వాడొస్తే పచ్చగడ్డి కట్టలు లెక్కబెట్టు కోవాలి... ఒకటా... రెండా... సవాలక్ష పనులు.

బోర్!

బోర్!

బోర్!

ఈ జీవితం ఒక బోర్... పరమ బోర్.

ఆ రోజు...

అమ్మ శవాన్ని వలుగురూ పైకెత్తినప్పుడే మల్లి నిశ్చయం చేసుకుంది.

ఈ బందిఖానా నుంచీ బయట పడాలి.

ఈ జైలు నుంచీ పారిపోవాలి.

ఈ చీకటి నుంచీ వెలుగులోకి వెళ్ళాలి.

ఈ సంకుచితత్వాన్నుంచీ విశాల ప్రపంచం లోకి... పంజరం తలుపు తెరిస్తే ఎగిరిపోయే చిలకమ్మలా తుర్రున ఎగిరిపోవాలి.

లేకపోతే...

లేకపోతే ఏముంది...

అమ్మ శవాన్ని లేపినట్టు వలుగురు లేపి...

ఊరికి ఉత్తరంగా తీసుకెళ్ళి...

బండెడు కట్టెలు... డబ్బెడు కిరోసనాయిలు పోసి...

పిడికెడు బూడిద చేస్తారు. గాలికి ఆ బూడిద ఎగిరిపోతుంది. ఎగిరి పోటం ఖాయం.

తండ్రికి ఉప్మ లేకుండా ఉప్మా చేసింది.

పంచదార లేకుండా టీ చేసింది.

ముగ్గురు జీతగాళ్ళకి చద్దెన్నం పెట్టింది.

కోళ్ళకి మేతేసింది.

గుడ్లు ఏరి ప్లాస్టిక్ ట్రెయిట్లలో పెట్టింది.

షావుకారు గారికి పాలు యిచ్చి వచ్చింది.

అమెరికా నుంచీ వాళ్ళ అల్లుడుగారు వచ్చిన ట్లున్నారు. అంతా హడావుడి. తొందరగా స్నానం చేసి... నాలుగు మెతుకులు నోట్లో కుక్కుకుని... ఆ పిచ్చి పుస్తకాలు తీసుకొని, డొక్కు బస్సు కోసం, మర్రిచెట్టు సెంటర్‌లో నుంచోవాలి.

x x x x x

నీళ్ళగదిలో మల్లి నిలబడే స్నానం చేస్తోంది. హడావుడిలో తవని తనెప్పడలా చూసుకోలేదు. పోనిద్దూ, ఏముందీ చూసుకోటానికి అనుకునేది. పావడా చుట్టుకుని... తువ్వాలు తలకి పిడ చకట్టు కట్టుకుని.. 'పట్టె మంచం రూం'లోకి వచ్చి అద్దంలో చూసుకుంది. 'పుణ్యం కొద్దీ పురుషా... పట్టె మంచం కొద్దీ మనిషా' మన స్సులో హమ్మింగ్... మల్లికి ఆశ్చర్యం వేసింది.

తనెంత అందంగా వుంది.

తనకి తెలీకుండానే మెత్తటి చేతుల్తో వళ్ళంతా తడుముకుంది. తను ఒకటో తరగతి చదువు తున్నప్పుడు అమ్మ ఎట్లా వుందో... అచ్చం అట్లానే వుంది.

నున్నటి వక్షోజాలు అంత ఎత్తుగా వున్నట్లు తనకే తెలీదు. అసలు, ఎప్పడయినా అద్దంలో చూసు కోటానికి టైం వుంటే కదా. గుండ్రటి మొహం... అద్దంలో... నవ్వింది. శాటిన్ గుడ్డ కప్పిన కొండల్లా వున్నాయి తొడలు. వంటి రంగు పింకు కలర్‌లోకి మారింది. పిక్కలు గట్టిగా... రౌండ్‌గా... ఇంకా నిశితంగా చూసుకుంటే... మల్లి బుగ్గలు ఎర్రగా మంకెన పూలల్లా గున్నాయి. చేతులే బాగలేవు. వ్యవసాయపు పనులు చేసి మొగవాళ్ళ చేతుల్లా వున్నట్లనిపించింది మల్లికి. "ఇంత అందమయిన శరీరాన్ని ఈ కోళ్ళ షెడ్లకీ, గేదెల పాకలకీ, పేడ కుప్పలకీ, గడ్డిమేట్లకీ అంకితం చేసేసి, అమ్మలాగా చచ్చిపోటం ఎంత తెలివితక్కువ తనం"...! ఎంత తార్కికంగా ఆలోచిస్తున్నాను అనుకొంది మల్లి.

వేగంగా... బస్సు తొందర్లో... డ్రెస్ చేసుకుంది. బికినీ... బ్రాస్సీ... లోపల్లంగా... పైలంగా... మాచింగ్ జాకెట్... కాంట్రాస్ట్ ఓణీ... నాలుగు పీకులు పీకేటప్పటికి వంకీలు జుట్టు ఆర్డర్లో కొచ్చే సింది. లంగా కుచ్చెళ్ళు ఒక్కసారి వంగుని సర్దుకుంది. చిలకాకుపచ్చ లంగాకి జానెడం చులో ఎగిరిపోతున్న చిలకలు. తనూ అట్లా జరీ రంగు బంగారపు చిలక పిల్లా ఎగిరిపోతే... ఎంత బాగుంటుంది!

ఎక్కడికి?

ఎక్కడికి?

ఛా... మవ్ నోర్మూయ్యి... ఎక్కడికో అక్క డికి... ప్రతీ దానికీ అడ్డొస్తావ్! వయస్సుని కసిరింది మల్లి. పట్టె మంచం మీద పరుపు క్రింద హేండ్ బాగ్ తీసి డబ్బు మళ్ళీ ఒక్కసారి

లెక్క పెట్టుకుంది. చాలానే అయింది. నాన్నకి తెలీకుండా అమ్మిన గుడ్లూ, పాలూ కలిపి పిల్లలు పెట్టి, పెరిగి, చేతినిండా అయ్యాక హైదరాబాద్ వెళ్ళిపోవాలి. మళ్ళీ రాకూడదు. నాన్నని చూడటానికి కూడా రాకూడదు. బస్ పైకెళ్ళింది. మళ్ళీ ఆలోచనల చయనిక తెగిపోయింది. పుస్తకాలు తీసుకొని గుండెలకి వత్తుకుని పరుగు పెట్టింది.

దాదాపు కదులుతున్న బస్కెక్కి 'అమ్మయ్య' అనుకుంది. 'ఇదుగో మల్లీ... నీకోసం ఏ బస్సాపరు... ఇది చిటీబస్సు... ఆపరు... కొంచెం తొందరగా రా... లేకపోతే' కొంటెగా నవ్వాడు కండక్టర్ గాడు. వాడికి ఆడ పిల్లల్ని పలకరించడం హాబీ. ఎందుకో పెళ్ళాం వదిలేసింది.

'లేకపోతే... లేకపోతే... ఏం చేస్తావు?' రెట్టించింది మల్లి.

'ఏం చేస్తాం... ఎల్లిపోతాం...' వెకిలిగా నవ్వాడు.

'అప్పుడు కార్లో వస్తాను' అంది మల్లి వాడిని ఉడికిస్తూ

'కార్లోనా?' నోరు తెరిచాడు వాడు.

'ఆ... కార్లోనే...' వత్తి పలికింది.

'ఏం కారు? ఎప్పుడు?' వ్యంగ్యంగా నవ్వాడు

'అంబాసిడర్ కారు... హైదరాబాద్ వెళ్ళాక'

"మల్లీ... నీకు... పిచ్చేంటే?"

'నాక్కాదు... పిచ్చి... నీకు... వేపకాయంత వెర్రి'

డొక్కు బస్సు టవున్కి చేరుకునే టప్పటికీ ఎనిమిదయింది. ఇంగ్లీషు ట్యూషన్కి వెళ్ళి, అట్నించీ, కాలేజీ కెళ్ళాలి. నాన్నకిదో పిచ్చి. ఇంగ్లీషు గడగడా మాట్లాడాలని ఈ మాస్టర్ని పెట్టాడు.

"మాస్టారూ... మాస్టారూ..." తలుపు కొట్టింది మల్లి.

"రా... మల్లి... నీ కోసమే..." మాస్టారి మాట పూర్తికాలేదు.

"కొంచెం లేటయింది మాస్టారూ... ఇవ్వాళ శుక్రవారం కదా తలంటుకుని... హర్రీగా వచ్చేటప్పటికి" నసిగింది మల్లి.

'పర్లేదులే...'

'ఏంటి మాస్టారూ... అమ్మగారు లేరా... కాఫీ మీరే చేస్తున్నారు' గుమ్మం దగ్గర నుంచుంది మల్లి.

'నిన్న రాత్రి టెలిగ్రాం వస్తేను, హైదరాబాద్ బస్సెక్కించాను'

'ఎందుకంట?!'

'వాళ్ళమ్మకి వంట్లో బాగులేదట... హాస్పిటల్లో చేర్చార్ట... చూడాలంటేను... మల్లికి ఓ కప్పు యిచ్చి కుర్చీలో... కూర్చుంటూ మెల్లిగా కాఫీ సిప్ చేసారు మూర్తిగారు.

'వద్దు మాస్టారూ... నాకు కాఫీ అలవాటు లేదు'

'పర్లేదులే త్రాగు... ఒక్క రోజుకేం అవ్వదు' కప్పు బల్ల మీద పెట్టి సిగరెటు కోసం బెడ్ రూంలో కెళ్ళాడు ఇంగ్లీషు లెక్చరర్ మూర్తిగారు.

మాస్టారూ ఏం చేస్తున్నారా! అనే ఉత్సుకతతో తొంగిచూసింది రూంలోకి మల్లి.

'రా... మల్లీ... పరవాలేదు... ఎవరూ లేరు'

చనువుగా లోపలికెళ్ళింది మల్లి... అప్రయత్నంగా.

'మీ ఫీజు వారం రోజుల్లో పంపుతానని చెప్పాడు నాన్న'

'నేనడగలేదుగా' పొగ వాసన గది నిండింది.

'నేనడిగిందిస్తే... నేనే నీకు ఫీజిస్తా!'

"మీరా... నాకా... ఫీజా?" తడబడింది మల్లి

'అవును... నా ఫీజు 50 వదిలేస్తాను... ఇంకో 50 ఇస్తాను... మొత్తం వంద... మాట పదహార్లు'

'పోండి... మాస్టారూ... మీరు మరీనూ'

'నిజం... మల్లీ... తమాషా కాదు'

'ఏంటి మీరడిగేది'

'నిన్ను... చూడాలి' అంతే నేనేం చెయ్యను.


ఈ ప్రకటన దోమలకు ఒక హెచ్చరిక!

SHIELD దేశంలో తొలి సారిగా వస్తున్న వేప ఆధారిత ఏకైక దోమల నివారిణి (NEEM BASED MOSQUITO REPELLENT) దోమల పని పట్టేందుకు, మార్కెట్లో మోత మోగించేందుకు త్వరలోనే ఆంధ్రప్రదేశ్లోకి వస్తుంది.

ట్యూబ్ లో ద్రవరూపంలో ఉండే షీల్డ్ను మ్యాట్ మీద 3-4 చుక్కలు ప్రతి రాత్రి వేసి, స్విచ్ వేస్తే చాలు, దోమలు ఎక్కడివక్కడే పరారవుతాయి.

స్వచ్ఛమైన సహజ నూనెల ఆధారంగా తయారయింది. గాబట్టి షీల్డ్ పూర్తిగా రసాయన రహితం. అందుకే నిశ్చింతగా దీన్ని పసిపిల్లలున్న గదుల్లో సైతం, ఏ ఎలర్జీల గురించిన భయాలు లేకుండా వాడవచ్చు.

ఇతర మస్కిటో రిపెల్లెంట్స్ చాలా వాటిలో శ్వాసకోశ సంబంధిత సమస్యలను సృష్టించే డి - ఎల్లెత్రిన్ ఉంటుంది. అది లేని షీల్డ్ - సురక్షితమైన, ఆరోగ్య దాయకమైన ప్రత్యామ్నాయం.

SHIELD దోమల్ని తరిమి కొట్టేందుకు మాత్రమే కాకుండా, బొద్దింకలు, సాలెపురుగులు, బల్లులు, పెరటి తోటలను ఆశించే ఇతర క్రిమి కీటకాలను పారదోలేందుకు కూడా ఉపయోగించవచ్చు.

సురక్షితమైన, పొదుపైన, పర్యావరణానికి హాని చేయని ఈ బహుళార్థ సాధక ఉత్పత్తిని ఉపయోగించి ఇంటిలోని క్రిమి కీటకాల నుండి రక్షణ పొందండి!

అందుకే ఈ ప్రకటన దోమలకు ఒక హెచ్చరిక!

దీపావళి శుభాకాంక్షలతో!

సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

ప్రసాద్ ఏజెన్సీస్,
1-8-549, మొదటి అంతస్థు, ప్రియా బార్ లేన్,
చిక్కడపల్లి, హైదరాబాద్ - 500 020.


SHIELD

వేప ఆధారిత దోమల నివారిణి

తయారు చేయువారు:

గాయత్రి ఇండస్ట్రీస్,
హైదరాబాద్-500 659.

# ఇక్కడ పసిపిల్లలూ ప్రసవిస్తారు!?



సంఘం మెదడులో
గొంగళి పురుగులు
నిర్లజ్జగా విహరిస్తూనే వుంటాయి!

బట్టలిప్పకొంటున్న సంస్కృతిలో
తడిసిన ఆ తరంగ మలినం
మగరాయుడై పరిభ్రమిస్తూనే వుంటుంది!

పురుగులు పూ మొగ్గల్ని
తొలచి తొలచి తిన్నట్లు...
కామం కసుగాయల్ని
వెదికి వెదికి కాటేస్తుంది!

ఛెంగు ఛెంగున గంతులేసే బాల్యం
గర్భంలో గాయాల్ని మోస్తూ...
పులి వెనుక దాక్కున్న పిచ్చి మేకలా...
సామాజిక భూతం వెనుక
నక్కి నక్కి దాకుకుంటుంది!

తల్లి గుండెలో తలదాచుకుని
నొప్పి నొప్పికీ దిక్కుల్ని ముక్కలుచేసే
ఆర్తనాదాలతో
గర్వంగా గౌరవంగా ఆహ్వానించాల్సిన సృష్టిని

భయం తెరల చాటున...
చిక్కని చిట్టడవిలో చిరుతల మధ్య చిక్కిన చిన్నారిలా...
ప్రజా (మహా) సముద్రంలో రాలిన మంకెన పువ్వులా...
పద ఘట్టనల్లో నలిగి నలిగి ఒరిగిన చావులా...
బాల్యంలోంచి బాల్యాన్ని స్రవిస్తుంది!
ఫెళ ఫెళమని కడుపు విచ్చుకున్నప్పటి చావు కేకల్ని...

లోలోపల అణుచుకున్న పసితనం
ఎంతటి పెద్దరికాన్ని మోసిందో...
ఏం జరుగుతుందో తెలీని ఒంటరితనం
చిట్టి తల్లిని ఎంత కుళ్ళ బొడిచిందో...
ఏ దైతేనేం...

యుద్ధ విరామంలో వీధిలోకి వచ్చిన పిల్లలు
రక్తంతో తడిసిన...
ఈటెలూ... బాకులూ ఏరుకుని...
భయం భయంగా... ఆసక్తిగా దాచుకున్నట్లు...
ఆటలాడే ఈడుదాటని పిల్ల
ఆట బొమ్మలాంటి తన రూపాన్ని...
పాపం లాంటి పాపాయిని పాత గుడ్డలో చుట్టి
పెట్టెలో దాచేస్తుంది!

మనం మాత్రం...
సిగ్గులేనితనం చొక్కాలుగా
తొడుక్కుని...
మొహం చూపించలేని తనం
మేకప్పుగా పూసుకుని...
అంతా సజావుగా సాగిపోతూనే వుంటాం!

కారణమూలం తెలీని...
తల్లీ పిల్లలైన పిల్లలిద్దరూ
అందరికీ కేంద్ర బిందువులై
మూల్యాన్ని చెల్లిస్తారు!!

రావులపల్లి సునీత

తెలుసుగా నాకు ఎంత మంచి పేరుందో కాలేజీలో...

మల్లి ఒక్కక్షణం ఆలోచించింది. పట్టె మంచం పరుపు క్రింద రూపాయిల పిల్లలు పెట్టే కుందేలు బొమ్మ వున్న హాండ్‌బాగ్ గుర్తొచ్చింది.

మెల్లిగా బొందు... ముడి తీసింది... లంగా జారింది.

లోపల్లంగా కూడా తీసింది... డ్రాయరు... ఒక్కటే... జాక్కెట్టు హుక్కులు తీసింది... బ్రా క్లిప్ లాగింది.

ఆశగా చూసాడు మూర్తి. మల్లి రొమ్ము మీద బలమైన చెయ్యి... కాసేపు...

'వద్దు మాస్టారు... చూస్తానన్నారు... అంతే'

'ఏం చెయ్యను...'

'చూస్తానన్నారుగా...!'

మాస్టారి కళ్ళు మల్లి శరీరం మీద పాము పిల్లల్లా ప్రాకాయి.

'ఎంత బాగుంది ఆశ్చర్యపోయాడు. అంత అందమైన ఫిగర్ అతను ఇంతకు ముందు చూడలేదు.

గడియారం గంటలు కొట్టింది. తొమ్మిది. ట్యూషనయింది.

యింక వెళ్తాను మాస్టారు... చాలా దూరం నడిచి వెళ్ళాలి. కాలేజీ టైం అయింది.

'ఎందుకు మల్లీ రిక్షాలో వెళ్ళు' పర్సుతీసి పది రూపాయలిచ్చాడు మూర్తి.


'మరి మీరన్న మాట పదహార్లు...'

'అదా!'

'అదే'

"తీసుకో" మూరు, యాభయి, పది, అయిదు, ఒకటి కొత్త నోట్లు యిచ్చేసాడు మూర్తి. మల్లి డ్రెస్

# అతిగా అలంకరించుకున్న పద్యాలొద్దు



సూటూ బూటూ వేసుకుని
నెక్‌టై కట్టుకుని బ్రీఫ్‌కేస్ పట్టుకుని
బ్రోకెనింగ్లీషులో తిరిగే పద్యాలొద్దు
జీవితం బురద నదులీదుతున్నప్పుడు
పద్యాలకు మాత్రం ఎందుకంత టెక్కునిక్కు
చెప్పలేస్కోకపోయినా రానిచ్చే
పార్టీలకే వెళ్లాలి మన పద్యం

నెక్‌టై పద్యం గమ్మత్తైనది
ఎటో చూస్తూ మాట్లాడుతుంది
బ్రీఫ్‌కేసు ఊగిస్తుంది కాని ఎప్పుడు
అడ్మైర్ చేసినట్టు చూశామా
నెత్తినెక్కి కూచుంటుంది
సూటిగా కళ్లలోకి చూస్తే
లైన్ల మధ్యకు ముడుచుకుంటుంది

నిద్దట్లోంచి అలాగే లేచొచ్చినా
మంచి పద్యాన్ని ఇట్టే కనిపెట్టొచ్చు
అర్ధనిమీలిత నేత్రమది ఉరవిచ్చిన మల్లె
ఉనికీ రాహిత్యాల విభజన రేఖపై పరిమళం
అది 'నవ్వినా ఏడ్చినా మనకు కన్నీళ్లొస్తాయి'
దాన్ని ఎప్పుడు చూసినా
అప్పుడే పుట్టినట్లుంటుంది
కాస్త ఎదిగిన పద్యమైతే
పెదిమలమీద పాల మరకలుంటాయి
ఎత్తుకుంటే కిలకిల నవ్వుతుంది
ఆకలేస్తే గీమని ఏడుస్తుంది
అయినవాళ్ల బట్టలు తడి చేస్తుంది

—హెచ్చార్కె

వేసుకుని డబ్బులు సన్నటి మడత పెట్టి బ్రాలో పడేసింది.

'వస్తాను మాస్టారూ!'

'మల్లీ... ఈ మాటు నేనడిగింది యిస్తే... మూడొందలు'

'టైమయింది మాస్టారు... వెళ్ళాలి'

'నీ యిష్టం' ఆలోచించుకో...'

x x x x x

మల్లి కాలేజికి వెళ్ళేటప్పటికే క్లాసు బిగినయింది. తెలుగు పాఠం చెబ్తోంది మాడమ్. "మల్లీ... నీకు మంచి తెలివి తేటలున్నాయి... కొంచెం శ్రద్ధగా చదివితే మంచి టీచరవుతావు... అందులో గొంతు కూడా బాగుంటుంది... ఎందుకు లేటయింది"

"బస్ లేటయింది మాడమ్" ఆటోమాటిగ్గా అబద్ధం చెప్పింది మల్లి.

"వెళ్ళు... వెళ్ళి కూర్చో" పర్మిషనిచ్చింది మాడమ్. బెంచీ మీద కూర్చుని పుస్తకం తెరిచింది. మాడం చెప్తున్న పద్యం మల్లి తల కెక్కటం లేదు.

"ఖర్మకాలి... ఈ ముండలాగా... టీచరు కావాల్ట... తన అందానికి తగిన పోస్టు అదా! అయినా దానికి 'ఏం తెల్సు వంకాయ పులుసు" నవ్వుకుంది మల్లి.

ఉన్నట్టుండి ఎందుకు నవ్వింధో అర్థం కాలేదు మిగిలిన పిల్లలకీ, మాడమ్ గారికీ...

ఇంటి కెళ్ళాక రహస్యంగా డబ్బు దాచిన చోట 126 రూపాయలు పెరిగాయి. నాన్న టీచర్ కివ్వమన్న 50 కూడా కలిసింది. ఇట్లా డబ్బు... ఇంతింతై.. వటుడింతై అన్నట్లు పెరిగి... బోలెడయితే హైదరాబాద్ కాదు మద్రాసో... బొంబాయో కూడా వెళ్ళచ్చు. చాలా డబ్బు సంపాదించవచ్చు. మల్లిలో ధనకాంక్ష... గ్రీడీనెస్ పెరిగింది. అవునూ డబ్బు సంపాదించటం ఎట్లా?

'ఓస్... యింతేనా!'

'విన్నాకటి అడుగుతాను... అడుగుతాను... అని వూరిస్తే... ఏదో అనుకున్నాను! అన్నాడు రాజు. అతను కోళ్ళ ఫారంలో చేరిన కొత్త కుర్రాడు. బి.ఎ. మొదటి సంవత్సరం చదువుతూనే మానేశాట్ట.


'ఎందుకూ చదువు మానేసావు?' అడిగింది మల్లి.

'అదే అది లేక. డబ్బు లేదు. మాకు గవర్నమెంటివ్వరు... అగ్ర కులాల కివ్వరు. మా నాన్న మీద దొంగకేసు పెట్టి ఉద్యోగంలోంచి తీసేసారు కంపెనీ వాళ్ళు'

'ఏం వచ్చింది వాళ్ళకి'

'మాయరోగం... మేనేజర్‌కి మా నాన్నగార్కి పడలేదట. ఆయన చెయ్యమన్న వెధవ పనులు, ఈయనగార్కు చెయ్యలేదు, ఆయనగార్కి కోపం వచ్చి తీసేసారు. అమ్మ జబ్బు పడింది.'

'డాక్టర్‌కి చూపించలా? డాక్టర్‌కి సమయానికి చూపించక పోవటం వల్లే మా అమ్మ చనిపోయిందిట. నాన్న వ్యవసాయప్పనులయ్యే దాకా ఆగాడు. అయ్య వచ్చే వరుకూ అమావాశ్య ఆగుతుందా? జబ్బు ముదిరింది... అమ్మ చచ్చిపోయింది. ఊరి గుళ్ళో ఆచారిగారు ఆయుర్వేదం మందిచ్చారు.




పని చెయ్యలా. అప్పటికే లివరు బాగా చెడిపోయిందిట...' గడగడా చెప్పింది మల్లి.

'మేం సమయానికే చూపించాం... కానీ అది చాలా పెద్ద జబ్బుట... పేగులోంచి ముక్క తీసి మద్రాసు పంపారు... రిపోర్టు కూడా వచ్చింది... "క్యాన్సర్" అన్నారు. తగ్గదట. మందులతో ఉపశమనం అంటే... అమ్మ మంచం ఎక్కగానే నాన్నగారు బాగా పాడైపోయారు. ఆయనగారు తాగుడు అలవాటు చేసుకున్నారు. చెల్లెలుంది... దానికి నేను పంపే డబ్బులే ఆధారం' ఆవేశంతో అన్నీ చెప్పేసాడు రాజు.

నీ కథా నా కథా ఒకలాగే వున్నాయి' గొణిగించి మల్లి.

'పోన్లే నే చెప్పిందంతా మర్చిపో... ఆం... ఏంటి డబ్బు సంపాదించట కదూ. లక్ష మార్గాలున్నాయి' మల్లి కళ్ళు మెరిసాయి.

'మరి నువ్వు అవన్నీ వదిలేసి... ఇట్టొచ్చావేం?'

'నా లాంటి వాడికి ఎక్కడి కెళ్ళినా చుక్కెదురే... నీకు మంచి ఛాన్సులున్నాయి'

'ఏమిటో చెప్పు... ఆలోచిద్దాం, కొంచెం వులుసెయ్యమంటావా?' ఆతృతంగా అడిగాంది మల్లి.

'ఉదాహరణకి... మల్లీ కోపం తెచ్చుకోకూడదు'

'చెప్పవయ్యా... మ...సారీ మగాడా?' మల్లి నాలిక్కరుచుకుంది.

'నీ లాంటి అందమయిన పిల్లలు మోడలింగ్ చెయ్యొచ్చు

'అంటే'

"అంటే... మజ్జిగ పొయ్యి... "కంచీశారీహౌస్... మంచి పట్టుచీరలకు దర్శించండి మీరు కంచీశారీ హౌవుస్ – సుల్తాన్ బజార్" అని ప్రక్కన అమ్మాయి బొమ్మవేస్తాడే అదీ మోడలింగ్ అంటే అర్థం అయిందా?

'అమ్మాయి కాదు... విజయశాంతి... అందరినీ వెయ్యరు! '

'అక్కడే పప్పులో... అదే... తప్పులో కాలేసావు'

"విజయశాంతి సినిమాలకి రాకముందు అన్నానికీ, టీ నీళ్ళకీ, లాట్రీలు కొడుతున్న రోజుల్లో... నాలాంటి మేథావి... ఇచ్చిన అయిడియాతో ఇచ్చిన బొమ్మ అది ఎంతిచ్చారో తెలుసా... తెలీదు... నువ్వు ఊహించలేవు నీవల్ల కాదు, నీకంత బ్రెయిన్ లేదు... అవునా?"

"చెప్పరాదూ సస్పెన్స్ ఎందుకూ?"

'పది వేలు ఒక్కటే ఒక్క ఫోటోకి అప్పట్లో పది వేలు'

"పదివేలా? నిజ్జంగా? ప్రామిస్!"

"ప్రామిస్.. మా అమ్మమీద ప్రామిస్!"

'నాన్న వస్తున్నాడు.. ఇంకోసారి మాట్లాడుకుందాం'

'ఎంతసేపే మల్లీ... ఆ ఎదవలకి భోజనాలు... పెట్టిన కొద్దీ, తింటూనే వుంటారు... చేసేదేం లేదు... ఇంకచాల్లే... నువ్వెళ్ళి చదువుకో'

'అట్లాగే నాన్నా!'

'పట్టెమంచంమీద పడుకుంటే... మాస్టారు ముట్టుకోటం... ఆశగా చూడటం... డబ్బివ్వడం... జాకెట్లో దోపుకోటం, అన్నీ... గుర్తొచ్చాయి అదే... రాజయితే... ఎంత బాగుండేదీ... ఆ ఊహ రాగానే మల్లీ రెక్కల గుర్రం ఎక్కింది... అది ఆకాశంలో వేగంగా... మబ్బుల మధ్యగా ఎగిరిపోతుంది... మల్లి చేతిలో పుస్తకం జారిపోయింది.... ఎగిరి... ఎగిరి ఆ గుర్రం ఒక పెద్ద తోటలో ఆగింది. దాన్నిండా చెట్లు. చెట్లనిండా పూలు... పూల మీద తేనెటీగలు... ఎన్నిపూలో ఎన్నిరంగులు... కళ్ళు చాలవు... ఆ పూల చెట్ల మధ్య పెద్ద జలయంత్రం... నీళ్ళు చిమ్ముతోంది వర్షంలా... దాని చుట్టూ సగం చేపా, సగం స్త్రీ, మత్స్యకన్యలు, రాతిశిల్పాలు... ప్రక్కనే కొలను... కలువపూలు... ఎర్రగా ముకుళితహస్తాల్లా... ఎంత అందంగా వున్నాయనీ... రెక్కల గుర్రం...తీరిగ్గా గడ్డిమేస్తోంది. విశాలమయిన పచ్చికబయలు... దేవుడు పారేసుకున్న పెద్ద ఆకుపచ్చ జేబురుమాల్లా వుంది... తను తన బరువు కోల్పోయింది. గాలి బుడగలా... కాగితంపడవలా... పాలమీగడలా తేలిపోతోంది. వెనుకాల ఎవరో తనని తరుముకుస్తున్నారు. రాక్షసుల్లా వున్నారు. భయపడి పారిపోతోంది. ఇంతలో రాజువచ్చి అమాంతం ఎత్తుకొని రెక్కల గుర్రం మీద కూర్చోబెట్టి వాళ్ళ నుంచీ రక్షించి తీసుకెళ్ళాడు. నింగీ నేలా కలిసిన చోట... ఇంద్రధనస్సు వంగిన చోట... చందమామ... తారతో మాట్లాడే చోట అందరూ ఆహారంతినకుండా తేనె త్రాగేచోట ఆగారు. అక్కడ.. అక్కడ... అక్కడే. తర్వాత కల అయిపోయింది. నిద్రమెలకువ వచ్చింది. మామూలే 'మల్లీ... మల్లీ... ఎంతసేపు పడుకుంటావు? బాగా పొద్దెక్కింది ఇంకలే చాలా పనులున్నాయి. మల్లికి సహనం చచ్చిపోయింది. కోపం తారాస్థాయికి చేరింది. మళ్ళీ మొదలు. గానుగెద్దు జీవితం.

'ఏంటి మల్లీ అంత కంగారు?' మామూలుగా అడిగాడు రాజు

'ఏంటి మల్లీ అంత కంగారు?' వెక్కిరిస్తు చెప్పింది మల్లి

'కోపం కాబోలు'

'కాదు ఆనందం, నీకూ మా నాన్న లాంటి నాన్నవుంటే తెలిసేది'

'ఎవరికి తగ్గవాళ్ళు వాళ్ళకుంటార్లే ... అది దైవనిర్ణయం'

'కబుర్లు కాదు చాకిరీ... అంటే...'

'నీకు తేలిగ్గా డబ్బులు సంపాదించాలని ఆశ వుంది. అంతేనా...'

'అవును... తప్పా'

'తప్పకాదు... కానీ... కొంచెం కష్టం'

'ఫరవాలేదు... కష్టమేదో ఒక్కసారి ఏడిస్తే పోతుంది. రోజూ ఈ గోలేమిటి?'

'అందరూ రోజూ ఒకే పనిచేస్తారు మల్లీ... నువ్వు వుత్త పిచ్చిదానివి... రైలింజను డ్రైవరు, రేపు విమానం నడపడు. పైలట్ వెరైటీ కోసం ఆటో తోలడు. టాక్సీవాడు బాగుంటుందని రిక్షా తొక్కడు. రిక్షా వాడు ఒక్కసారి అంతరిక్షానికీ పోడు... రోజూ పనులు మారవు కొన్నాళ్ళుపోతే నీకు హైదరాబాద్ కూడా బోరనిపిస్తుంది... ఇది చాలు... ఇది వద్దు అని చెప్పాల్సింది... నీ మనస్సు... నీ పరిసరాలు కాదు నేను కాదు మనస్సు... ముందర దాన్ని కట్టేస్తే బాగుంటుంది.'

'మనిద్దరం మోడల్ పనికి హైదారాబాద్ వెళ్దాం. బావుంటే... వుందాం లేకపోతే... మనమూ మన పేడా పిడకలు.. కోళ్ళూ, గుడ్లు... పులుసూ, మజ్జిగా, మామూలే ఎలా వుంది అయిడియా'

'బాగుంది కానీ పైసలు కావాలి... నా దగ్గర్లేవు...

పైగా... పిల్లని తీసుకుపోయాడని చెడ్డపేరు. మీ వాన్న పోలీసు రిపోర్టు ఇచ్చినా ఇస్తాడు... అసలే కోపిష్టి'

'గాడిదగుడ్డు... ధైర్యం లేదని చెప్పరాదూ. పోది... డబ్బు వా దగ్గరుంది... హైదరాబాద్ తీసుకెళ్ళు. నాకిప్పుడు 19 సంవత్సరాలు నేను మేజర్ని... నేనే ఇష్టపూర్వకంగానే వచ్చాను, అతని తప్పేం... లేదని చెప్తాను. పోలీసులు కాదు... వాళ్ళమ్మమ్మ మొగుళ్లొచ్చినా చెప్తాను... నాకా... డబ్బు సంపాదించే షార్ట్‌కట్ చెప్పవయ్యా... సారీ... మగాడా!'

"సరే... పద... నీ ఇష్టం... తర్వాత నన్ను..."

"మాటలొద్దు... చేతలు..."

* * * *

బస్సు భాగ్యనగరం, డిపోలో ఆగింది.

రాజు ఆటో ఎక్కి "బేగంపేట... బ్రాహ్మణవాడి"

'చాలా పైసలవుతాయి' ఆటోవాడు జలక్ వేశాడు.

'మాది హైదరాబాదే... నేను ఉర్దూ మీడియంలో...'

'మీరు బ్రామ్మలా?' 'కాదు... అలాంటివాళ్ళం'

ఆటో ఓ పాతయింటిముందు ఆగింది. చాలా పాత ఇల్లు.

> **లక్ష్మీపూజ**
>
> దీపావళి అమావాస్యనాడు చీకటిపడిన తర్వాత లక్ష్మీదేవి బయలుదేరుతుందట. ఆ చీకటిలో ఆమెకి దారి సక్రమంగా కనబడాలనే ఉద్దేశంతో ప్రతివారూ తమ గృహాన్ని శోభాయమానంగా వెలుగులతో నింపి తమ గృహానికి ఆహ్వానం పలుకుతారు.
>
> బెంగాలీలు దీపావళినాడు 'జ్యేష్ఠాదేవి' అనే శనేశ్వర దేవతను ఆరాధిస్తారు.
>
> -సి హెచ్. లక్ష్మి

పాత జమీందార్ల బంగళా టైపులో వుంది. శోభ పోయింది.

మెయిన్ గేటువేసుంది. ప్రక్క గేట్లోంచి సందుంది.

దాని చివర గోడకానుకుని... ఓ పెద్ద షెడ్డుంది. పన్నెండు భాగాలు. వరండా.. గది వంటిల్లు.... బాత్రూం... లెట్రిన్... అంతే... అద్దె కక్కుర్తి కొంపలా వుంది.

'అమ్మా అన్నయ్యొచ్చాడే' గట్టిగా అరచింది ఓ అమ్మాయి.

మంచంమీదున్నావిడ చిరునవ్వు నవ్వింది. అంతే.

'జబ్బులో, జరాభారంలో, దరిద్రంలోనే ఇంత అందంగా వుంది, చిన్నప్పుడు ఎంత బాగుండేదో మరి' మల్లికి వాళ్ళమ్మ గుర్తొచ్చింది. దాదాపు ఏడుపొచ్చింది. బలవంతంగా ఆపుకోవాల్సి వచ్చింది.

'వీళ్ళ ఫారంలోనే నేను పని చేస్తున్నాను. పేరు మల్లి'

'కొంతకాలం రానన్నావు... పైగా ఇంకో అమ్మాయిని'

'అదికాదే చెల్లాయి... ఈవిడగారు... ఈ మహానగరంలో షార్ట్‌కట్‌లో డబ్బు సంపాదించి... తన దగ్గరున్న రెండు వేలని రెండు లక్షలు... సారీ రెండు కోట్లు చేసి... కారులో... ఎందుకులే...'

'చాలు.. టీ తీసుకోండి'

'మల్లి... మా చెల్లాయి'

'చెప్పాలా... ఫ్రెంటు'

'అయితే ఏం చేస్తావురా! అన్నయ్యా ఈ అమ్మాయిని?'

'మన అరవింద్‌కి పరిచయం చేస్తాను. వాడు ఫోటోగ్రాఫర్ కదా... మోడలింగ్ చెయ్యాలని సరదా




## ఉబ్బసం వ్యాధికి ప్రత్యేక చికిత్స

దగ్గు, ఆయాసము, ఇస్నోఫీలియా, సోరియాసిస్ మొ. సమస్త చర్మవ్యాధులకు, కీళ్ళనొప్పులకు, సమస్త దీర్ఘవ్యాధులకు, సమస్త చర్మవ్యాధులకు, దాంపత్యసుఖము లేకపోవుట, సంతానము లేకపోవుట, లైంగిక (నరముల) సమస్యలకు, దురభ్యాసమువలన కలిగిన నరముల బలహీనతకు అనువంశిక ఆయుర్వేద చికిత్సా నిపుణులు-"ఆయుర్వేద అలంకార" డా. డి. మార్కండేయులు ఆయుర్వేద భిషక్ & ఆయుర్వేద స్కిన్ స్పెషలిస్ట్. పోస్టుద్వారా కూడా చికిత్స కలదు. సంప్రదించండి: డా. డి. మార్కండేయులు, పార్కు రోడ్డు, గుడివాడ-521 301. ఫోన్: 2522 & 2540.

క్యాంపులు:

ప్రతి నెల 1, 16 తేదీలలో రాజమండ్రి, హోటల్ అశోకాలో, కోటగుమ్మం వద్ద.
ప్రతి నెల 2, 17 తేదీలలో కాకినాడ, వీనస్ ఎ.సి. లాడ్జి, కల్పనా టాకీస్ వద్ద.
ప్రతి నెల 6, 21 తేదీలలో భీమవరం, సత్యకృష్ణ లాడ్జి, జువ్వలపాలెం రోడ్.
ప్రతి నెల 9వ తేదీ ఒంగోలు, హోటల్ పూర్ణిమలో, బస్టాండ్ వద్ద.
ప్రతి నెల 10వ తేదీ నెల్లూరు, హోటల్ చిన్ని ఇంటర్నేషనల్ (ఎ.సి.), శ్రీనివాస థియేటర్ సందు.
ప్రతి నెల 11వ తేదీ ప్రొద్దుటూరు, D.C.S.R. కాంప్లెక్స్ (లాడ్జి)లో, R.T.C. బస్‌స్టాండ్ ఎదురుగా.
ప్రతి నెల 25వ తేదీన ఖమ్మం, హోటల్ కిన్నెర (ఎ.సి.)లో, బస్‌స్టాండ్ వద్ద.
ప్రతి నెల 26వ తేదీన కొత్తగూడెం, హోటల్ లేపాక్షిలో.

* ప్రతి క్యాంపులోనూ ఉ. గం. 10 నుండి రాత్రి గం. 10 వరకు. పై క్యాంపు తేదీలు మినహా మిగిలిన రోజుల్లో డాక్టరుగారు గుడివాడ క్లినిక్‌లో ఉంటారు.

పాపం'

'పాపంకాదు... పుణ్యమే...'

'ప్రతి దానికీ తిట్లాక్కకోడిపుంజులా పోట్లాడితే... ఈ ఊళ్ళో పనులు అవ్వవు... తల్లీ'

'అమ్మెలా వుంది.? లతా!'

'చూసావుగా'

'నాన్నగారు వచ్చారా?'

'రెండు నెల్లయింది!'

'మనం దురదృష్టవంతులం'

'సర్లేకానీ... భోజనం చేసి ఆ అమ్మాయిని అర విందికి పరిచయం చేసిరా! తర్వాత ఆ అమ్మాయి అదృష్టం'

'అదే నేమా చెప్తాను'

'అయితే వెళ్దాంపద' అంది మల్లి.

'ఈ అవతారంతోనా?' నవ్వాడు రాజు

* * * *

'హల్లో ఎప్పుడొచ్చావురా? ఎక్కడో ఉద్యోగం అన్నావు'

'ఏం లేదు... పలాయనత్త్వం... కోళ్ళకి సజ్జ లెయ్యటం కూడా... ఒక ఉద్యోగమా... అమ్మ బాధచూడలేక... కనీసం మందులకయినా వస్తుం దని... ఒక విస్తరి తగ్గుతుందని పారిపోయాను'

'ఈ అమ్మాయి ఎవరు?'

'అదే.. వస్తున్నాను.. ఈ అమ్మాయి మా కోళ్ళఫారం ఓనర్‌గారి... చికెన్. మోడలింగ్ చేసి త్వరగా పైకొచ్చి... నమ్రతా శిరోద్కర్, లిసారే, ఐశ్వర్యారాయి, సుచిత్రా కృష్ణమూర్తిలా చాలా పెద్దగా ఎదిగిపోయి...'

'అర్థం అయింది' అరవింద్ రాజుని ఆపాడు.

'ఆ అమ్మాయికి తను చాలా అంతగత్తెనని నమ్మకం'

'అవును' అరవింద్ ఆమె ఫీచర్స్ చూస్తున్నాడు

పనికొస్తుందంటావా' రాజుకి భయం మొదల యింది.

'ట్రై చేద్దాం... "బంజారా" అని హెర్బల్ షాంపూ వాళ్ళు ఒక యాడ్ అడిగారు... ఈ ఫోటో పంపుదాం... వచ్చితే... సక్సెస్ ఫాలోస్ సక్సెస్'

'థ్యాంక్స్ రా!'

మనలో మనకేంటిరా!'

'ఇంతకీ...'

'అదేం కాదు'

మల్లి ఏం మాట్లాడలేదు.

'మల్లి అంటె పిల్లిలా ఏం బాగుండదు... పేరాదు. పేరు మార్చేద్దాం... మల్లికా రాజేంద్ర అని పెడదాం టెంపరరీగా...' అని అంటూనే

ఈచీర
విన్ననే 'చీర సాగరం'లో
'వెలిసింది'...!
రెండ్రోజులు కట్టుకుని
నీళ్ళలో ముంచితే
దాని రంగూ
'వెలిసింది'...!! — భమిడిపాటి

ఓ 20 ఫోటోలు తీసాడు, జుట్టు మీదచూసి... తడిపి నానా గందరగోళం. మల్లి అన్నీ చెప్పినట్టు చేసింది.

'ఏ సంగతీ... రెండ్రోజుల్లో... నేనే వచ్చి చెప్తాను...'

'అక్కడ వాళ్ళ నాన్న'

'ఏం ఫరవాలేదు' అంది మల్లికా రాజేంద్ర.

'బంజారా'కి మల్లికా రాజేంద్ర సెలక్టయింది. సక్సెస్ ఫాలోస్ సక్సెస్... అరవింద్ లిఫ్ట్ పనిచేసింది.

'క్లీన్' టూత్‌పేస్ట్

'పోల్‌స్టార్' డిటర్జెంట్స్

'ఫెనా' సోప్స్

'సూర్యా' సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్రొడక్ట్స్

'కూల్‌కింగ్' ఎయిర్ కూలర్స్

'వీనస్' టీ

'చంద్రా' అప్పడాలు... అన్నిటికి మల్లికా రాజేంద్ర పెద్ద మోడలయిపోయింది.

వీనస్ 'టీ' షూట్ చేస్తుంటే...

ఫెర్నాండేజ్‌తో పరిచయం అయింది.

అతను వీనస్‌కి పి.ఆర్.ఓ.(పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) కార్లో తీసుకెళ్ళి బాస్‌కి పరిచయం చేసి 'మనం తీసే టి.వి. ఎపిసోడ్‌లో మల్లికా రాజేంద్రని తీసుకుందాం సార్!!' అన్నాడు వినయంగా

'ష్యూర్.. ష్యూర్' అన్నాడు బాస్.

ఫెర్నాండేజ్ వెళ్ళిపోయాడు.

'మోడల్‌గా నీకెంత వస్తోంది?'

'నెలకి పదివేలు'

'మేం ఇరవయి... ఇస్తాం మాకు తప్ప ఎవరికి చెయ్యకూడదు.'

'అరవింద్ గార్నీ రాజుగార్ని కనుక్కుని చెప్తాలి'

'వాళ్ళెవరు'

'ఒకాయిన నా మెంటార్... ఒకాయిన నా ఫ్రెండ్ ఢీ'

'టేక్ యువర్ ఓన్‌టైం'

ఆఫర్ గురించి చెప్పింది. మల్లికా రాజేంద్ర

'నీ ఇష్టం' అన్నాడు అరవింద్

ఏం చెయ్యాలో అర్థం కాలేదు.

రాజు దగ్గర కెళ్ళింది.

వాళ్ళమ్మని నలుగురు ఎత్తుతున్నారు... ముందు రాజు కుండతో—

లతని ఓదార్చింది మల్లిక.

అరవింద్‌తో చెప్పకుండా ఫెర్నాండేజ్‌తో వెళ్ళడం రాజుకిష్టం లేదు.

కానీ ఇది సమయం కాదు.

రాత్రి ముగ్గురూ వరండాలో కూర్చున్నారు.

రాజు

లత

మల్లిక

అరవింద్ కారాగింది.

వస్తూనే లతని పలకరించలేదు.

రాగానే రాజుని పరామర్శించలేదు అరవింద్

'మల్లికా.... వీనస్‌కి కాగితం రాసిచ్చారా?'

'లేదు... మీకు చెప్పకుండా వెళ్ళినందుకే విచారి స్తున్నాను'

సారీ... ఇంకెప్పుడూ ఇట్లా చెయ్యను... ప్లీజ్ కైండ్లీ పార్డన్ మీ సార్! మల్లికకి ఏడుపు ఆగలేదు.

ఎంత మంది మంచివాళ్ళు

"థ్యాంక్ గాడ్... నువ్వు కాదు... దే వర్ అరెస్టెడ్ ఫర్ ఇల్లీగల్ ట్రాఫిక్" అన్నాడు అరవింద్

'సారీ.. క్షమించమని అడిగే అర్హత'

సినిమా డైలాగులొద్దు మల్లికా!' అన్నాడు రాజు.

'సో టుమారో... సారీ...' అరవింద్ నాలిక్కరు చుకున్నాడు.

'కాదు రేపే నువ్వూ లతా... రిజిస్ట్రార్ ఆఫీసులో మారేజ్ చేసుకుంటున్నారు.... అదే అమ్మ ఆఖరి కోరిక... నేను జాబ్‌కి...

'ఇంకా నయం... మా పెళ్ళి చూసి అక్షింతలు...'

'దండలు తెస్తాను' తలవంచుకున్నాడు రాజు.

'మీకు దండలు మేమతెస్తాం' అన్నాడు అరవింద్

మల్లిక నిజంగా మొదటి సారి సిగ్గుపడింది.

* * * *

'ఇల్లుకనుక్కోటం కష్టంఅయిందమ్మా'

'ఎప్పుడొచ్చావునాన్నా'

'రావటం కాదు మల్లీ... అక్కడంతా అమ్మేసి ఇక్కడ ఒక కోళ్ళఫారం...'

'ఇక్కడ కూడా మళ్ళీ...'

'వద్దునాన్నా... యూ ఆర్ రిటైర్ట్... టేక్‌రెస్ట్'

'నువ్వింగ్లీష్ మాట్లాడుతుంటే నాకింక రిటైర్ కాక ఏంటమ్మా'

'అదీ... వెరీగుడ్' అన్నాడు రాజు.

'వెంకటేష్ హాచరీస్‌కి ఒక యాడ్ కావాలిట... ఒక కోడిని పట్టుకొని ఫోజివ్వాలి' అన్నాడు అర వింద్.

'నో ప్లీజ్... నో... కోళ్ళు' అంది మల్లిక గట్టిగా నవ్వారు...

లత

అరవింద్

రాజు

మల్లిక

మనలాయిన.... 'మళ్ళీ... చాలా సేపయింది ఇంక పడుకోండమ్మా' అన్నాడు.